

# ఉద్యాన పంటలే దిక్సూచి

**కుల్కచర్లలో ఆయిల్‌పామ్, గులాబీ, కూరగాయల సాగును పరిశీలించిన కలెక్టర్ దీపక్ తివారి**

**రైతులకు ఆధునిక సాగుపై దిశానిర్దేశం.. రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**కుల్కచర్ల, ఆగస్టు 19 (వుదయం బ్యూరో)**

వికారాబాద్ జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించి రైతులకు అదనపు ఆదాయ మార్గాలను కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి, ఐఏఎస్ కుల్కచర్ల మండలంలో పర్యటించి ఆయిల్‌పామ్, గులాబీ, కూరగాయల తోటలను పరిశీలించారు. రైతులు అనుసరిస్తున్న ఆధునిక సాగు విధానాలను పరిశీలించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.బండివెల్లికచెర్ల గ్రామంలో రైతు శ్రీ సంజీవరెడ్డి 6.5 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను కలెక్టర్ సందర్శించారు. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి వినియోగం, అంతర పంటల సాగు తదితర అంశాలను అధికారులను, రైతును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని నేలలు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు అర్హత, ఆసక్తి ఉన్న రైతులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ మొక్కలు, బిందు సేద్యం తదితర అంశాలకు రాయితీ సహాయం అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఆయిల్‌పామ్‌తో పాటు అంతర పంటల సాగు**

ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, పెసర్లు, బొబ్బర్లు, వేరుశెనగ వంటి పంటలను సాగు చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ప్రధాన పంటతో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా తోట పూర్తిస్థాయి దిగుబడికి వచ్చే వరకు రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు.అంతర పంటల సాగును ప్రోత్సహించేందుకు ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి రూ.4,200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వ సహాయం అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**గులాబీ తోటపై ప్రత్యేక దృష్టి**

అనంతరం అదే గ్రామంలో రైతు సాగు చేస్తున్న గులాబీ తోటను కలెక్టర్ పరిశీలించారు. గులాబీ సాగులో రైతు అనుసరిస్తున్న పద్ధతులు, పెట్టుబడి, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వాతావరణం, నేల స్వభావానికి అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.

**మల్చింగ్‌తో కూరగాయల సాగు**

రాంనగర్ గ్రామంలో సుమారు 4.5 ఎకరాల్లో రైతులు మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న బీర, కాకర, చిక్కుడు, టమాట పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఏ. సత్తార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్, మండల ఉద్యాన శాఖ అధికారి ఎం. సంతోష్ కుమార్, ఆయిల్‌పామ్ హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, ఏఈఓలు, ఉద్యాన శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**జిల్లా ఫస్ట్ ప్రాజెక్ట్‌కు బాటలు**

ఆయిల్‌పామ్ నుంచి గులాబీ వరకు.. మల్చింగ్ కూరగాయల నుంచి అంతర పంటల వరకు.. రైతుల ఆదాయాన్ని పెంచే ఉద్యాన సాగు విధానాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ రాయితీలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, ఆధునిక సాగు పద్ధతులను విస్తృతం చేస్తే వికారాబాద్ జిల్లా ఉద్యాన రంగంలో మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందని వ్యవసాయ, ఉద్యాన శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

# శ్రావణ మాసం పరమశివునికి అత్యంత ప్రియమైన మాసం

**ఒక సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు....**

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 19.....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శివాలయంలో శ్రావణమాసం శుద్ధ సప్తమి పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రావణమాసం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమని వారు ఇలా వివరించారు .అయితే మిగిలిన 11 నెలలు ఉండగా శ్రావణ మాసమే ఎందుకు భోలేనాథుడికి అత్యంత ప్రియమైనదనే ప్రశ్న సహజంగానే మనసులో తలెత్తుతుంది. దీనికి సంబంధించిన కారణాలు మన పురాణాల్లో వివరించబడ్డాయి .శివుడు శ్రావణ మాసాన్ని ఆదరించడానికి అనేక పురాణ గాథలు ఉన్నాయి. పురాణాల ప్రకారం, తన తండ్రి దక్షుడు నిర్వహించిన యజ్ఞంలో ఆత్మాహుతి చేసుకునే ముందు సతీదేవి, తదుపరి జన్మలో కూడా శివుడినే తన భర్తగా పొందుతానని ప్రతిజ్ఞ చేసింది. ఆ తరువాతి జన్మలో సతీదేవి హిమవంతుని కుమార్తెగా పార్వతీదేవిగా జన్మించింది.

వివాహ యోగ్యురాలైన తరువాత పార్వతీదేవి, శివుడిని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేసింది. ఈ శ్రావణ మాసంలోనే ఆమె నిరాహార దీక్షతో ఘోర తపస్సు చేసింది. ఆమె తపస్సుకు ప్రసన్నుడైన మహాదేవుడు పార్వతీదేవిని తన భార్యగా స్వీకరించడానికి సిద్ధపడ్డాడు.

**ఈ కారణంగానే శ్రావణ మాసం శివుడికి అత్యంత ప్రియమైనదిగా భావించబడుతుంది*.**

ఈ నెలలో అవివాహిత కన్యలు ఉత్తమ భర్తను పొందాలనే కోరికతో శివారాధన చేస్తారు*.మరొక విశ్వాసం ప్రకారం, దేవాదిదేవుడు మహాదేవుడు ఈ శ్రావణ మాసంలో తన అత్తవారింటికి విచ్చేస్తాడని చెబుతారు. శివుని భూలోకాగమనం కారణంగా ప్రపంచమంతా ఆయనను ఆరాధిస్తుంది. అందువల్ల ఈ మాసం శివునికి అత్యంత ప్రియమైనది*.

శివ పురాణం ప్రకారం, మృకండ మహర్షి కుమారుడు మార్కండేయుడు దీర్ఘాయుష్షు కోసం శివుని శరణు చేరాడు. శ్రావణ మాసంలో ఘోర తపస్సు చేసి శివుడిని ప్రసన్నం చేసుకున్నాడు. మహాదేవుడు మార్కండేయునిపై అత్యంత సంతోషించి తన కృపను కురిపించాడు. శివకృప వల్ల యమధర్మరాజు కూడా మార్కండేయుని ప్రాణాలను తీసుకోలేకపోయాడు*. మరో ధార్మిక విశ్వాసం ప్రకారం, శ్రావణ మాసం నుండి నాలుగు నెలల పాటు మహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఆ సమయంలో సృష్టి పాలన బాధ్యతను శివుడు స్వీకరిస్తాడు. అందుకే శివారాధనకు శ్రావణ మాసం అత్యుత్తమమైనదిగా భావించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యాన్ని నమిలేస్తే ఖబర్దార్!

**వెట్టిచాకిరీ, బాల్యవివాహాల రాక్షసత్వంపై పంజా విసిరిన చట్టం!**

**గొర్రెల కాపరిగా బాలుడికి నరకయాతన.. నిందితుడు నగేష్‌పై కఠిన కేసు (నేర సంఖ్య: 127/2026)!**

**పసిపాపల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊచలు లెక్కపెట్టాల్సిందే: అధికారుల తీవ్ర హెచ్చరిక**

**'అరగిద్ద' మట్టిలో బాలకార్మిక రహిత విప్లవం!**

**గట్టు, ఆగస్టు 19 (వుదయం బ్యూరో)**

బాల్యపు పురివిప్పే ఊహలను వెట్టిచాకిరీ రాక్షసత్వంలో తొక్కిపెట్టి.. పసికందుల మెడలకు ముళ్లు వేసే కుళ్ళిన సామాజిక ఆచారాలపై 'బాలల హక్కుల పరిరక్షణ వేదిక' రణభేరి మోగించింది. పసిపిల్లల రక్తాన్ని పిండుకునే శ్రమదోపిడీదారులకు, బాల్యవివాహాల ముసుగులో ఆడపిల్లల బ్రతుకులను చిదిమేసే మూఢత్వానికి ఇక్కడే చరమగీతం పాడుతామని హెచ్చరించింది. మండల పరిధిలోని అరగిద్ద గ్రామాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ "బాలల స్నేహపూర్వక రక్షణ దుర్గం"గా మార్చి తీరుతామని సమర శంఖారావం పూరించింది. అరగిద్దలో నిర్వహించిన మహాజన చైతన్య సదస్సు శ్రమదోపిడీదారుల గుండెల్లో గుబులు పుట్టించింది. . చట్టం పంజా! పెంచికలపాడు గ్రామంలో గొర్రెల కాపరి ముసుగులో కే. నరేష్ (తల్లిదండ్రులు: జామలమ్మ, నరసింహులు) అనే చిన్నారిపై సాగుతున్న కటికి వెట్టిచాకిరీ దారుణాన్ని అధికారులు బట్టబయలు చేశారు. బాలుడిని ఆ నరకం నుంచి రక్షించిన ప్రతినిధులు, ఈ దారుణానికి ఒడిగట్టిన అరగిద్దకు చెందిన నగేష్ అనే శ్రమదోపిడీదారుడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రథమ సమాచార నివేదిక సంఖ్య 127/2026 తో తీవ్రమైన కేసు నమోదు చేయించారు. నిందితుడికి తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేస్తూ, బాధితుడిని సురక్షితంగా బాలల సంక్షేమ కమిటీ ముందు ప్రవేశపెట్టారు. లింగ వివక్షకు చరమగీతం.. ఇంటి నుంచే విప్లవం! మహాత్మా ఫౌండేషన్ మండల బాధ్యులు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆడపిల్లలను తక్కువగా చూసే కుంచిత మనస్తత్వానికి స్వస్తి పలకాలన్నారు. అమ్మాయిలైనా, అబ్బాయిలైనా సమానమేనని, ఇద్దరికీ బడిబాట పట్టించి సమాన అవకాశాలు ఇవ్వడమే అసలైన ధర్మమని స్పష్టం చేశారు. అనంతరం చిన్నారుల చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, "బాలకార్మికులు లేని గ్రామం"గా అరగిద్దను మార్చేందుకు ప్రజలతో విప్లవాత్మక ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా సరే.. చట్టం, ప్రజలు కలిసికట్టుగా తొక్కేస్తారని ఈ సదస్సు ఉద్ఘాటించింది

# లక్ష్యం పెద్దదైతే.. విజయం మీదే!

**విద్యార్థి దశ నుంచే ఉన్నత ఆశయాలతో అడుగులు వేయాలి**

**చదువులో వెనుకబడితే ప్రత్యేక శిక్షణ.. ప్రతిభకు డిజిటల్ బాట**

**పదో తరగతిలో శతశాతం ఫలితాలే లక్ష్యం**

**బీచుపల్లి గురుకులం, ఎర్రవల్లి కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**ఎర్రవల్లి, ఆగస్టు 19 (వుదయం కరస్పాండెంట్)**



విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని..వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కేవలం పుస్తకాలకు పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సృజనాత్మక రంగాల్లోనూ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసేలా విద్యాసంస్థల్లో నాణ్యమైన బోధనతోపాటు అవసరమైన వసతులు కల్పించాలన్నారు. బుధవారం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వివిధ సబ్జెక్టుల్లో వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అందించడంతోపాటు ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ లెర్నింగ్ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఎఫ్ఏ1 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కులను సబ్జెక్టుల వారీగా తెలుసుకున్న కలెక్టర్.. ఫలితాలను విశ్లేషించి లోపాలను సరిదిద్దాలని సూచించారు. రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. 550 మార్కులపై గురి! పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా.. ఎక్కువ మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు సాధించేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. ఫుడ్ కమిటీ సభ్యులు ప్రతిరోజూ భోజనాన్ని పరిశీలించి నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు. వంటగదిని పరిశీలించిన ఆయన.. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉన్న వంట సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థులకు సరైన కొలతలతో ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. కేజీబీవీలోనూ కలెక్టర్ తనిఖీ అనంతరం ఎర్రవల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రతిరోజూ అందిస్తున్న ఆహారం, మెనూ, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ శ్రద్ధగా చదవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తే కేంద్రంగా.. విద్యార్థుల అభ్యసన స్థాయి నుంచి భోజన నాణ్యత వరకు ప్రతి అంశాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడం తోపాటు వారి ప్రతిభను అన్ని రంగాల్లో వెలికితీసేలా విద్యాసంస్థలు పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో గురుకుల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలత, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలి

**- టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి**

**వుదయం, దుబ్బాక ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల సాధన కోసం టీజీఈజేఏసీ చేపట్టిన ఉద్యమానికి ఉపాధ్యాయులంతా ఏకతాటిపైకి రావాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దుబ్బాక పట్టణంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం కేవలం డిమాండ్ల సాధన కోసం మాత్రమే కాకుండా ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని అన్నారు.పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ నివేదికను వెంటనే వెల్లడించి సవరించిన వేతనాలను అమలు చేయాలని, బకాయి ఉన్న డీఏ వాయిదాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మెరుగైన నగదు రహిత వైద్య సేవలు అందేలా ఈహెచ్‌ఎస్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తిరుపతి రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 27న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ-ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్మన నర్సింహారెడ్డి, మల్లేశం, జిల్లా కార్యదర్శి శివాజీ, యూటీఎఫ్ నాయకులు శ్రీను, టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, రాంచంద్రం, సంతోష్, లక్ష్మీనారాయణ, నవీన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తా

**-- పేరపళ్ళ రైతులతో శివకుమార్ రెడ్డి ముఖాముఖి**

**నారాయణపేట ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి)**



ఎవరి భూమి ఎంత సేకరించారో లెక్కలు ఉంటాయని ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామని మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులతో భూములు కోల్పోతున్న పేరపళ్ల రైతుల సమస్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పేరపళ్ళ గ్రామం లో బుధవారం భూనిర్వాసితులు, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు.జాయమ్మ చెరువు, పైప్‌లైన్, కాలువల కోసం భూములు కోల్పోయిన రైతులు.. ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటి నుంచి సర్వేలు, హద్దులు, పరిహారం కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు తీసుకున్నా ఇప్పటికీ పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని, తమ సమస్యకు స్పష్టమైన పరిష్కారం కనిపించడం లేదని వాపోయారు. ఇదే సమయంలో రీసర్వే చేపడతామని, ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, ఎవరి భూమి ఎంత మేర సేకరించారో లెక్కలు ఉంటాయని, భూమి కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామని కుంభం శివకుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.ఇప్పటికే సర్వేలు, భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో మళ్లీ రీసర్వే అవసరం ఎందుకు వచ్చింది? గతంలో చేసిన సర్వేలో ఎక్కడ తప్పులు జరిగాయి? ప్రతి రైతు నుంచి ఎంత భూమి సేకరించారు? ఎంత పరిహారం నిర్ణయించారు? ఎంత చెల్లించారు? ఇంకా ఎంత పెండింగ్‌లో ఉంది? ఈ వివరాలు రైతులకు స్పష్టంగా అందిస్తామని ఆయన రైతులకు వివరించారు. రైతులు మరో కీలక సమస్యను కూడా ముందుకు తెచ్చారు.జాయమ్మ చెరువు కోసం భూమి సేకరించిన తర్వాత కొంతమంది రైతులకు ఒకటి, రెండు గుంటలు మాత్రమే మిగిలే పరిస్థితి ఉందని చెబుతున్నారు.ప్రాజెక్టు పనుల కారణంగా ఆ మిగిలిన భూములకు రాకపోకల మార్గం కూడా ఇబ్బందికరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయానికి పనికిరాని స్థాయిలో చిన్నచిన్న ముక్కలుగా మిగిలే భూములను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, వాటినీ సేకరించి తగిన పరిహారం ఇవ్వాలని రైతులు శివకుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఒకవైపు భూములు కోల్పోయిన రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే.. మరోవైపు తమ సమస్యలు చెప్పుకునేందుకు వెళ్లినప్పుడు కొందరు అధికారులు నిర్లక్ష్యంగా, వెటకార ధోరణిలో మాట్లాడి పంపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలు విన్న కుంభం శివకుమార్ రెడ్డి వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా



**మిరుదొడ్డి, ఆగస్టు 19, వుదయం:**

గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని సర్పంచ్ ప్రమీలాదేవి, రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సాయికుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. సుమారు 15 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ఎస్సీ కాలనీలో వేయడంతో గ్రామంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడిందని తెలిపారు. గతంలో ఎస్సీ కాలనీకి వెళ్లాలంటే నడవడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో సీసీ రోడ్డు వేసి కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. త్వరలోనే మురికి కాలువల నిర్మాణం కూడా చేపడతామని వెల్లడించారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. కాలనీలో సీసీ రోడ్లు వేయడం పట్ల స్థానికులు సర్పంచ్ ప్రమీలాదేవితోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హత్యకు గురైన రేఖ కుటుంబాన్ని పరామర్శించిన యువకులు

*** కూతుర్లకు రూ.10 వేల ఆర్థిక సహాయం**

**అక్బర్ పేట-భూంపల్లి, ఆగస్టు 19, వుదయం:**

ఇటీవల భూంపల్లి గ్రామంలో హత్యకు గురైన కుంట రేఖ కుటుంబ సభ్యులను యువకులు బుధవారం పరామర్శించారు. రేఖ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ సందర్భంగా జక్కపూర్ గ్రామానికి చెందిన గురిజాల కొండల్ రాజు రెడ్డి, ఉమ్మెంతల ముత్యంరెడ్డి కలిసి రేఖ కూతుర్లకు రూ.10 వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని యువకులు భరోసా ఇచ్చారు. మానవతా దృక్పథంతో సహాయం చేయడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల నవ్య నరేష్, ఎస్ఎంసి చైర్మన్ వడ్ల ప్రభాకర్, వార్డ్ సభ్యులు బాలిశెట్టి సిద్దవ్వ, శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దోమకొండ నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**మహబూబ్ నగర్ ఆగస్టు 19(వుదయం ప్రతినిధి)**

75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ -2026) కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెవెన్యూ అదనపు కలెక్టర్, 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ( ఈఆర్ఓ) జె.ఎల్.బి. హరిప్రియ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జాబితాలో నో మ్యాపింగ్ డిస్క్రిపెన్సీస్ కేటగిరీల్లో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ -2026 మార్గదర్శకాల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై 2026 ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఓటర్లు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు పరిశీలించి పరిష్కరించనున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్ మండలాల తహసీల్దార్లు,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ సహాయ అధికారులు ( ఈ ఆర్ ఎస్ ఓ జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల, నవాబ్‌పేట మండలాల డీటీలు, 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల డీటీ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి: కలెక్టర్**

**1.02 లక్షల మంది అనామలీస్ జాబితాలో**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 19, (వుదయం ప్రతినిధి):**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఆర్ఓలు, ఏఆర్ఓలతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. 2002 ఓటరు జాబితా ఆధారంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వం జారీ చేసిన 11 రకాల అధికారిక ధ్రువపత్రాల ఆధారాలను స్వీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సీఈఓ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రత్యేకంగా సమావేశమై సమీక్షించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 910 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2002 ఓటరు జాబితా ఆధారంగా మ్యాపింగ్ కాని ఓటర్లు 13,216 మంది, అనామలీస్ జాబితాలో 1,02,635 మంది ఉన్నారని పేర్కొన్నారు.మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని, ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై పౌరసత్వ ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేపట్టి ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చూడాలన్నారు. మ్యాపింగ్, నోటీసుల జారీ, క్లెయిమ్‌లు-అభ్యంతరాల పరిష్కారం ప్రతి దశను సమన్వయంతో పర్యవేక్షించి నిర్ణీత సమయంలో ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.చేన్నయ్య, ఆర్డీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్యూర్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ



**పి.ఎ.సి.ఎస్ సేవలను అభినందించిన సురేందర్ మోహన్**

**తెలకపల్లి, ఆగస్టు 19, (వుదయం ప్రతినిధి):**

తెలకపల్లి మండలం చిన్న ముద్దునూరులో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్యూర్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్‌ను ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేందర్ మోహన్ బుధవారం సందర్శించారు. మిల్లులోని ప్రాసెసింగ్ యూనిట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి మిల్లు పనితీరు, నాణ్యత ప్రమాణాలు, ఉత్పత్తి సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతుల ఉత్పత్తులకు విలువ జోడించి ప్యూర్ కోల్డ్ ప్రెస్ ఆయిల్‌ను వినియోగదారులకు నాణ్యతతో అందిస్తున్న పి.ఎ.సి.ఎస్ సేవలను ఆయన ప్రశంసించారు. రైతులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ఇటువంటి మిల్లులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తరించి గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టిన పి.ఎ.సి.ఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిని సి.ఇ.ఓ ధర్మవరం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ రఘునాథరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మధు, సీనియర్ ఆడిటర్ పురుషోత్తం, సంఘ వైస్ చైర్మన్ యాదయ్య, కార్యవర్గ సభ్యులు రాజ మహేందర్ రెడ్డి, అచ్చుతా రెడ్డి, డొమైన్ ఎక్స్‌పర్ట్స్ సృజన్, తరుణ్ తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కడుపులో నుండి దాదాపు 3 కిలోల కనితి తొలగింపు

**......... శాస్త్ర చికిత్సతో మహిళా ప్రాణాలు కాపాడిన పద్మాలయ ఆసుపత్రి యాజమాన్యం**

**(వుదయం ) పెద్ద శంకరంపేట ప్రతినిధి ఆగస్టు 19.**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ కడుపులో నుండి దాదాపు మూడు కిలోల కనితి ఆపరేషన్ చేసి తొలగించినట్లు పెద్ద శంకరంపేటలోని పద్మాలయ ఆసుపత్రి వైద్యులు రజిని శ్రీనివాస్ లు బుధవారం తెలిపారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట గ్రామానికి చెందిన సాయమ్మ (40) గత ఆరు మాసాలుగా కడుపు నొప్పితో బాధపడుతుందని పేర్కొన్నారు. దీంతో ఆమె పెద్ద శంకరంపేటలోని పద్మాలయ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరిందన్నారు. సాయమ్మను వైద్యులు స్కానింగ్ చేసి పరిశీలించడంతో కడుపులో కనితి ఉందని గుర్తించారు. దీంతో ప్రముఖ వైద్యులు సర్జన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి మహిళ కడుపులో నుంచి దాదాపు (3) కిలోల కనితి తొలగించినట్లు వివరించారు. ఈ ఆపరేషన్ లో పద్మాలయ హాస్పిటల్ వైద్యులు రజిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులపై రైతులకు అవగాహన

**దౌల్తాబాద్ ఆగస్టు 19 (వుదయం):**



రాబోయే రెండు నెలల్లో చోటుచేసుకునే వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మండల స్థాయి అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు రాయపోల్ మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10.30 గంటలకు రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా రాబోయే రెండు నెలల్లో వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకునే మార్పులకు అనుగుణంగా పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరి సాగుకు బదులుగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆయా పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు వివరిస్తారని పేర్కొన్నారు.సమావేశానికి సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ కోరారు.



# కంజర్ల విజయలక్ష్మి రాఖీ పండుగ సందడి

**పల్లె పల్లెలో అన్నదమ్ములకు రాఖీ కడుతూ ఆత్మీయత**

**యాలాల ఆగస్టు 19 వుదయం ప్రతినిధి:-**

మండల పరిధిలోని గోరెపల్లి, విశ్వనాథ్ పూర్ బానాపూర్ గ్రామంలో బుధవారం కంజర్ల విజయలక్ష్మి యాదవ్ గారి రాఖీ పండుగ సందడి చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ అన్నదమ్ములకు రాఖీలు కడుతూ, రాఖీ పండుగ యొక్క గొప్పతనాన్ని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని కంచర్ల విజయ లక్ష్మి వివరించారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీక అనే సందేశంతో పల్లెల్లోని ప్రతి వర్గానికి చెందిన సోదరులను ఆత్మీయంగా పలకరిస్తూ రాఖీలు కట్టారు. అయితేఇప్పటికే శ్రీమంతాలు, జనని కిట్స్ వంటి కార్యక్రమాలతో గడప గడపకు వెళ్లి గర్భిణీ మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబాల్లో సంతోషాన్ని పంచుతున్న విజయక్క... అదే ఆత్మీయతతో ఇప్పుడు పల్లె పల్లెనా అన్నదమ్ములకు రాఖీ కడుతూ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తున్నారు.

**ప్రజలతో కేవలం కార్యక్రమాలకే పరిమితం కాకుండా...**

వారి కుటుంబాల్లో ఒక సభ్యురాలిగా, ఆడపడుచుగా కలిసిపోతూ సేవ చేయడమే విజయక్క ప్రత్యేకత అని స్థానికులు పేర్కొంటున్నారు.
పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా కలుపుకుంటూ తాండూర్ కుటుంబం మనందరి కుటుంబం" అనే భావనను ముందుకు తీసుకెళ్తున్న విజయలక్ష్మి రాఖీ పండుగ కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కంజర్ల విజయలక్ష్మి యాదవ్ గారు కొనసాగిస్తున్న ఈ ఆత్మీయ రాఖీ సంబరాలు తాండూర్ పల్లెల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారాయి.ఈ కార్యక్రమంలో గొర్రెపల్లి సర్పంచ్ లక్ష్మీ మల్లేష్ ఉప జిల్లా మాజీ కోషన్స్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా ప్రకాష్ గౌడ్, అనిల్ గౌడ్, జగదీష్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

*** మండల ప్రత్యేక అధికారి టి.లింగస్వామి**

**దౌల్తాబాద్, ఆగస్టు 19 (వుదయం):**



ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు సంప్రదాయ వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి టి.లింగస్వామి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టి.లింగస్వామి మాట్లాడుతూ రాబోయే సెప్టెంబర్‌లో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వర్షపాతం గణనీయంగా తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు. వరి సాగుకు బదులుగా కూరగాయలు, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని తెలిపారు.జిల్లాలో ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు చేసిన నేపథ్యంలో రైతులు ఆయిల్‌పామ్ సాగుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నీటి సంరక్షణకు ఫామ్‌పాండ్లు ఎంతో ఉపయోగకరమని, వీఆర్‌జీ రాంజీ పథకం కింద ఫామ్‌పాండ్ల ఏర్పాటుకు 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏవో సాయికిరణ్, సర్పంచులు దుర్గేష్, బండారి లాలు, గంగాధరి స్వామి, ప్రకాష్, ఏపీవో రాజు, ఏఈఓలు అభిలాష్, నరేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ వేడుకకు ముఖ్య అతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య

**రాయికోడ్ వుదయం**



అల్లాపూర్ గ్రామానికి చెందిన ఉసిరికెపల్లి మల్లన్న - నాగమణి కుటుంబం నూతనంగా నిర్మించిన గృహంలో బుధవారం నిర్వహించిన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ DCMS చైర్మన్ సిద్దన్న పాటిల్, మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదారనాథ్ పాటిల్, బస్వరాజ్ పాటిల్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, అల్లాపూర్ సర్పంచ్ చరణ్ కుమార్, కూసునూర్ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, పందు రంగారెడ్డి, నవీన్, హుల్గేరా సర్పంచ్ నర్సింహా, మాజీ సర్పంచ్ సతీష్, మాజీ ఎంపీటీసీ పండరి, మాజీ యువజన అధ్యక్షుడు ప్రభాకర్, యువజన అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని గృహప్రవేశ వేడుకను విజయవంతం చేశారు.నూతన గృహ యజమానులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు లేని దేశం రాజులేని రాజ్యంతో సమానం

**లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మీపతి గౌడ్**

**నారాయణపేట టౌన్ ఆగస్టు 19(వుదయం ప్రతినిధి)**




జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు ఉట్కూరు మండలం లోని పగిడిమర్రి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు రైతులతో మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి అన్నారు. రైతు సంక్షేమ పథకాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని ఈ పథకాల వల్ల లాభాలు రైతులు వాటిని ఉపయోగించుకోవాలనితెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోవాగలము అన్నారు. ఉచిత న్యాయ సహాయం 15100 హెల్ప్ లైన్ పరిష్కారానికి ఒక చట్టం గురించి తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన న్యాయపరమైన రక్షణ, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మూడు లక్షల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు మీ యొక్క సమస్యలకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ యొక్క సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది అని ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు. గృహంలో ఇరు పక్షాలు కలిసి జీవించి, వివాహేతర సంబంధం, ఉమ్మడి కుటుంబంగా కలిసి జీవించే కుటుంబ సభ్యులతో సంబంధాలు, ప్రతిపాదిత చట్టం ప్రకారం సోదరీమణులు, వితంతువులు, తల్లులు, ఒంటరి మహిళలు లేదా దుర్వినియోగదారుడితో నివసిస్తున్న మహిళలు కూడా చట్టపరమైన రక్షణకు అర్హులు, గృహ హింస చట్టాలు, వరకట్న డిమాండ్ల ద్వారా వేధించడం ఇతర ఆస్తి గురించి వేధించడం, హాని చేయడం, గాయపరచడం లేదా అపాయం కలిగించడం, వరకట్న నిషేధ చట్టం, 1961తో మొదలై వరకట్నానికి సంబంధించిన హింసను అరికట్టడానికి అనేక చట్టాలు రూపొందించబడ్డాయి, ఇది వరకట్నం ఇవ్వడం మరియు స్వీకరించడం నేరంగా మారింది. చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి, రెండు కొత్త సెక్షన్లు సెక్షన్ 498 ఏ సెక్షన్ 304 బి భారతీయ శిక్షా స్మృతి లోకి ప్రవేశపెట్టబడ్డాయి. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం 2005 గృహ హింస యొక్క నిర్వచనాన్ని శారీరక, భావోద్వేగ, లైంగిక, శబ్ద, ఆర్థిక హింసను చేర్చడానికి మరింత విస్తృతం చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్, క్రాంతి జూనియర్ అడ్వకేట్ మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ , పంచాయత్ సెక్రటరీ అసిఫా , గ్రామ సర్పంచ్ జాఫర్ , పారా లీగల్ వాలంటీర్లు పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**దౌల్తాబాద్, ఆగస్టు 19 (వుదయం):**

బీఆర్ఎస్ రాయపోల్ మండల అధ్యక్షుడు రాయపోల్ వెంకటేశ్వర శర్మ అమ్మమ్మ రాయపోల్ లలితభాయి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోలిపేట సతీష్ రెడ్డితో కలిసి వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే లలితభాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.లలితభాయి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారిని ఓదార్చి, ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ యాదగిరి, సర్పంచులు మాసంపల్లి రాజు, మహమ్మద్ పర్వేజ్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, జీవన్ రెడ్డి, రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజుగౌడ్, బాగిరెడ్డి, ఉప సర్పంచులు రాజు, సంతోష్, వార్డు సభ్యులు పరశురాములు, మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు, నాయకులు షాదుల్లా, జగపతి రెడ్డి, భార్గవ్, నందు, అక్బర్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం

**కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈఓ గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్, ఆగస్టు 19 (వుదయం):**

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు సూచించారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు వారి అభ్యసన స్థాయిని మెరుగుపరచడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమన్నారు.
కాంప్లెక్స్ సమావేశాల్లో చర్చించిన అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు సమష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు.
కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు నిర్దేశించిన పనులను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి బృందాలు పాఠశాలలను సందర్శించనున్నందున అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సర్దార్ హుస్సేన్, త్యాగరాజు, మెహరాజ్ బేగం, సీఆర్పీలు రాజు, చంద్రమౌళి, కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేదలకు వరం లాంటిది

**ప్రతి నిరుపేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరైన మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి**

**పుల్కాల్ ఆగస్టు 19 ;వుదయం**



సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని ఈసోజిపేట గ్రామంలో ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం నాడు ప్రారంభోత్సవం చేశారు. ఈ గృహప్రవేశం ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి గ్రామ అధ్యక్షులు. మున్నూరు మాణిక్యం పటేల్ చేతుల మీదుగా అట్టి నూతన గృహప్రవేశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతుల మీదుగా నూతన గృహాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు అన్నారు అంతేకాకుండా గ్రామంలో ఉన్న ప్రతి నిరుపేదలను అన్ని విధాల ఆదుకునేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు ప్రజల సంక్షేమానికి తమ మంత్రివర్యులైన దామోదర్ రాజనర్సింహ పుల్కల్ మండలం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో మంత్రివర్యులు ఎన్ని నిధులైన మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఏ ప్రభుత్వం చేయలేని పనులు కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మున్నూరు మల్లేష్ పటేల్ నూతన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఏరియా ఆస్పత్రిలో అరుదైన కంటి ఆపరేషన్

**- 30 ఏళ్ల యువకుడికి సంక్లిష్టమైన క్యాటరాక్ట్ శస్త్రచికిత్స విజయవంతం**

**- ఆపరేషన్ తర్వాత తొలిరోజే 6/18కు మెరుగుపడిన చూపు**

**వుదయం, సిద్దిపేట /నంగునూర్**



సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అరుదైన, సంక్లిష్టమైన కంటి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. నంగునూరు మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన సల్లారం భాను ప్రకాష్‌రెడ్డి (30) కుడి కంటిలో ఆరు నెలలుగా చూపు తగ్గడంతో ఆస్పత్రిలోని నేత్ర వైద్య విభాగాన్ని ఆశ్రయించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు కుడి కంటిలో సంక్లిష్టమైన క్యాటరాక్ట్‌తో పాటు పుట్టుకతోనే ఐరిస్ కొలోబోమా, కంటిలోని జోన్యూల్స్ బలహీనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో శస్త్రచికిత్స చేసి లెన్స్ అమర్చడం సవాలుగా మారింది. గతంలో పలు ప్రైవేట్ ఆస్పత్రులను సంప్రదించిన రోగికి శస్త్రచికిత్సకు సుమారు రూ.80 వేల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు.ఈ నేపథ్యంలో సిద్దిపేట ఏరియా ఆస్పత్రిలో వైద్యులు రోగిని పూర్తిగా పరీక్షించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. డి.డి. సంగీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె సూచనల మేరకు అవసరమైన మందులు, లెన్స్, ఇతర వైద్య పరికరాలను సమకూర్చి మంగళవారం శస్త్రచికిత్స నిర్వహించారు.నేత్ర వైద్య విభాగం హెచ్ఓడీ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కాంతశ్రీ, ఆర్ఎంఓ డా. సదానందం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చీకోటి విష్ణువర్ధన్ నేతృత్వంలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఆపరేషన్‌కు ముందు కుడి కంటిలో చూపు పూర్తిగా లేకపోగా, శస్త్రచికిత్స అనంతరం తొలిరోజే చూపు 6/18కు మెరుగుపడింది.చిన్న వయస్సులోనే సంక్లిష్టమైన క్యాటరాక్ట్ రావడంతో పాటు ఐరిస్ కొలోబోమా, బలహీనమైన జోన్యూల్స్ ఉండటం వల్ల ఈ శస్త్రచికిత్స వైద్యులకు సవాలుగా మారిందని తెలిపారు. అయినప్పటికీ క్లిష్టమైన కేసును సమర్థవంతంగా నిర్వహించి మంచి ఫలితాన్ని సాధించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందడంతో రోగి, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట ఏరియా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డా. సంగీత కోరారు.

# అవయవదానం.. మహాదానం




**"మరణించినా జీవించండి" అనే స్ఫూర్తితో ముందుకు రావాలి: డాక్టర్ రామచంద్రరావు**

**నాగర్ కర్నూల్‌లో అవగాహన సమావేశం**

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 19, (వుదయం ప్రతినిధి):**

అన్ని దానాల్లోకెల్లా అవయవదానమే గొప్పదని తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. రామచంద్రరావు అన్నారు. నాగర్ కర్నూల్‌లోని నేషనల్ హైస్కూల్‌లో అఖిల భారత శరీర అవయవదాతల సంఘం ఆధ్వర్యంలో అవయవదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ మరణానంతరం మన అవయవాలు మరొకరికి ప్రాణదానం చేయగలవనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి సరైన సమాచారం అందించాలని సూచించారు. మరణించినా జీవించండి అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవయవదానం కేవలం దానం కాదని, ఒకరి మరణం తర్వాత మరొకరికి జీవితాన్ని అందించే మహాదానమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో అవయవదానంపై చర్చ జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రముఖ గాంధేయవాది భూదానం సుబ్బారావు తన శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడం స్ఫూర్తిదాయకమని తెలిపారు.
అవయవదానాన్ని సామాజిక ఉద్యమంగా మార్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అవయవదాన సంఘం సభ్యులు, నేషనల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చావుబతుకుల మధ్య యువకుడు

**నా భర్తను కాపాడండి.. కన్నీరుమున్నీరవుతున్న భార్య మమత**

**సిద్దిపేట, ఆగస్టు 19 (వుదయం బ్యూరో)**



విధినేర్పిన గాయం ఆ పేద కుటుంబాన్ని తీవ్ర చీకట్లోకి నెట్టేసింది. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ ఇంటి యజమాని ఇప్పుడు ఆస్పత్రి బెడ్డుపై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. అత్యవసర వైద్యానికి రూ. లక్షలు కావాలని డాక్టర్లు చెబుతుంటే.. చేతిలో పైసా లేక, దాతల వైపు దీనంగా చూస్తూ ఆ భార్య కన్నీరుమున్నీరవుతోంది. "మీరు ఇచ్చే ప్రతి రూపాయి నా భర్త ప్రాణాలను కాపాడుతుంది.. మానవత్వంతో స్పందించి నా కాపురాన్ని నిలబెట్టండి" అంటూ వేడుకుంటోంది. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గంధమల్ల నాగరాజు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో కర్కపట్ల పరిశ్రమల ప్రాంతంలో బైక్‌పై వెళ్తుండగా అనుకోకుండా విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘోర ప్రమాదంలో నాగరాజు శరీరంలో కీలక భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో గుచ్చుకోవడంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. భుజం, మూత్రనాళ ప్రాంతంలో ఎముకలు విరగడంతో పాటు వెన్నుపూసకు ఫ్రాక్చర్ అయి, మెడ నరాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రస్తుతం ఆయన కుడి చేయి, కుడి కాలు పనిచేయలేని స్థితికి చేరుకున్నాయి.
గాయపడిన నాగరాజును కుటుంబ సభ్యులు హైదరాబాద్ బేగంపేట మెట్రో స్టేషన్ ఎదురుగా ఉన్న వెల్‌నెస్ హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, బీపీ, పల్స్ రేట్ పడిపోతుండటంతో పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్సలు, ఐసీయూ చికిత్సకు సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు ఖర్చవుతుందని స్పష్టం చేశారు. రోజువారీ రెక్కల కష్టంతో బతికే ఆ పేద కుటుంబానికి అంత పెద్ద మొత్తం భారం కావడంతో, నాగరాజు భార్య మమత దిక్కుతోచని స్థితిలో దాతల సాయం కోరుతోంది. ఒక కుటుంబం కూలిపోకుండా ఉండాలన్నా, ఆ యువకుడి ప్రాణాలు నిలవాలన్నా దాతల సహాయమే కొండంత అండ. మన వంతుగా చేసే చిన్న సాయం ఒకరికి పునర్జన్మనిస్తుంది. దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఫోన్ పే/గూగుల్ పే నంబర్లు 9866738225, 8186855008 ద్వారా లేదా SBI ఖాతా నంబర్ 20305790425 (IFSC: SBIN0004698, జగదేవ్‌పూర్ బ్రాంచ్), Bank of India ఖాతా నంబర్ 566110110003787 (IFSC: BKID0005661, బోడుప్పల్ బ్రాంచ్) కు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మానవతా దృక్పథంతో వేడుకుంటున్నారు. రోజువారీ కూలీ చేసుకునే నాగరాజు ప్రస్తుతం బేగంపేట వెల్‌నెస్ ఆస్పత్రిలో తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ఆయన శస్త్రచికిత్సలకు రూ. 12 లక్షలు అవసరం కాగా, దాతలు ఉదారంగా స్పందించి 9866738225 లేదా 8186855008 నంబర్లకు తోచిన సాయం అందించి ఒక ప్రాణాన్ని కాపాడాలని కోరుతున్నాం.

# తాసిల్దార్ తారా సింగ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి



***ఠాకూర్ సూరజ్ సింగ్ డిమాండ్**

**తాండూరు ఆగస్టు 19 వుదయం ప్రతినిధి:**

అవినీతి, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న తాండూరు తాసిల్దార్ తారా సింగ్‌ను సస్పెండ్ చేసి వెంటనే ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయాలని, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జనసత్తా వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఠాకూర్ సూరజ్ సింగ్ డిమాండ్ చేశారు భూముల విషయంలో అక్రమాలు: తప్పుడు పత్రాలు సృష్టించిన వారికి అనుకూలంగా తాసిల్దార్ తారా సింగ్ వ్యవహరించి, అసలైన హక్కుదారులకు నష్టం కలిగించారని ఆరోపించారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**రూ.12 వేల జరిమానా విధించిన కోర్టు**

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 19, (వుదయం ప్రతినిధి):**

హత్య కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరికి నాగర్‌కర్నూల్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. నాగర్‌కర్నూల్ మండలం పెద్దాపూర్‌కు చెందిన తొగరి బుద్దయ్య, తొగరి సువర్ణలకు ఈ శిక్ష ఖరారైంది. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి.రమాకాంత్ ఈ మేరకు తీర్పు వెలువరించారు.
ఐపీసీ 302 సెక్షన్ కింద ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. 452 సెక్షన్ కింద మూడేళ్ల సాధారణ జైలు, రూ.1,000 చొప్పున జరిమానా, 323 సెక్షన్ కింద ఆరు నెలల సాధారణ జైలు, రూ.1,000 చొప్పున జరిమానా విధించారు.
విధించిన అన్ని శిక్షలు ఏకాలంలో అనుభవించాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనపు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది.
ప్రభుత్వం తరపున ప్రాసిక్యూషన్ వాదనలు బలంగా వినిపించడంతో నిందితులపై నేరం రుజువైందని కోర్టు తీర్పులో పేర్కొంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ

**చర్ల, ఆగస్టు 19: (వుదయం ప్రతినిధి)**

ఫొటోగ్రఫీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఫొటోగ్రాఫర్లు, చిన్న, మధ్యతరహా ఫోటో స్టూడియోలను ప్రభుత్వం ప్రోత్సహించాలని చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆధునిక కెమెరాలు, ఇతర పరికరాల కొనుగోలుకు రాయితీలు కల్పించాలని, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ పథకాల్లో ఫొటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా చర్ల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చర్ల పోలీస్‌స్టేషన్ సమీపంలోని అమ్మ ఫోటో స్టూడియో వద్ద వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి బొల్లె సందీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చర్ల సీఐ రాజువర్మ ముఖ్య అతిథిగా హాజరై ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కెమెరాను ప్రపంచానికి పరిచయం చేసిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ రంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు.

ఫోటోగ్రఫీ రంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు తాండవ రాయుడు మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికీ, ప్రతి ముఖ్యమైన సంఘటనను భవిష్యత్ తరాలకు జ్ఞాపకంగా అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.

సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇర్ప తిరుపతి రావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం వృత్తి మాత్రమే కాదని, చరిత్రను భద్రపరిచే కళ అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఫోటోగ్రాఫర్లు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, గ్రామపంచాయతీ ఈవో బానోతు రాంబాబు, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇర్ప తిరుపతిరావు, కార్యదర్శి బొల్లె సందీప్, ట్రెజరీ పోలూరి సతీష్, వీరన్న, మచ్చ రాజా, ముక్కల శివ, సిరిపురపు మహేష్, యాలం రమేష్, హేలేష్, పవన్, ప్రవీణ్ సాంబ, రమేష్, తిలక్, ప్రదీప్, పాయల నాగరాజు, కోరం వేణు, శ్రావణ్‌కుమార్, ఋషికుమార్, బొబ్బిలిపాటి రవికిరణ్, ఇందుల శివకుమార్ తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**సత్తుపల్లి ఆగస్టు 19 ( వుదయం ప్రతినిధి )**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల( ఉర్దూ స్కూల్)లో సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెల్ది జగన్మోహన్ రావు చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీన లయన్ వెల్ది జగన్మోహన్ రావు లయన్ జంగా సత్యనారాయణ సెక్రటరీ లయన్ చల్లగుల్ల అప్పారావు ప్రెసిడెంట్ లయన్ దాసరి వామేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



# సత్తుపల్లి సలాం హోటల్ యజమాని పై దాడి

**సత్తుపల్లి ఆగస్టు 19 ( వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి సిద్దారం రోడ్ లో సలాం హోటల్ కు మంగళవారం రాత్రి 10 గంటలకు ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి పాడైన బిర్యాని ఇస్తావా అంటూ యజమాని నజీర్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి హోటల్ సామాగ్రి ధ్వంసం చేశారు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయదా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంబంధిత అధికారులు హోటళ్ళ లో సరిగ్గా తనిఖీలు చేయకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మునుగోడు మార్క్ కూసుకుంట్లే

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ రద్దు కుట్రలపై సమరం
- బస్ షెల్టర్ వివాదంపై నిజాలు తేలాల్సిందే
- అమలుకాని హామీలతో మోసం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి
- నేతల విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఆగ్రహం



**చండూరు,ఆగస్టు19(వుదయం):**

ప్రతి పల్లెకు తారు రోడ్లు, ప్రతి గల్లీకి సీసీ రోడ్లు వేయించి మునుగోడును అభివృద్ధి పథంలో నిలిపిన ఏకైక ప్రదాత మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డేనని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పేదలకు ఆసరాగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేసే కుట్రలను తిప్పికొట్టేందుకే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సోమవారం ఆయన చందూరులో ధర్నా చేశారని స్పష్టం చేశారు. బుధవారం చందూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. బస్ షెల్టర్ నిర్మాణానికి గతంలో తీర్మానించిన స్థలాన్ని వదిలి, అకస్మాత్తుగా వేరే చోట శంకుస్థాపన చేయడంపై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందేహాలు వ్యక్తం చేశారు. స్థల మార్పిడి వెనుక నిజానిజాలు భగవంతుడికే తెలియాలన్నారని, అంతే తప్ప కౌన్సిలర్లపై మాజీ ఎమ్మెల్యే ఎలాంటి వసూళ్ల ఆరోపణలు చేయలేదని స్పష్టం చేశారు. మండలంలో 'షాడో ఎమ్మెల్యే' పాలన సాగుతోందని, ప్రస్తుతం జరుగుతున్న పనులన్నీ గతంలో కూసుకుంట్ల మంజూరు చేయించిన నిధులతోనే నడుస్తున్నాయని తెలిపారు.

హామీలను గాలికి వదిలేశారు: ఇరిగి రామన్న, వెంకన్న

సొంత డబ్బులతో పింఛన్లు ఇస్తామని చెప్పి గెలిచిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆ హామీని నీళ్లలో కలిపారని నాయకుడు ఇరిగి రామన్న ఎద్దేవా చేశారు. చండూరును మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్‌గా చేసిన ఘనత కూసుకుంట్లేనని, ప్రస్తుతం సమీకృత మార్కెట్, శ్మశానవాటిక పనులను కూడా పూర్తి చేయలేక పోయారని పెద్దగోని వెంకన్న విమర్శించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు కొంరెడ్డి మధు, సామ సుజాత, తేలుకుంట్ల రాజకుమారి, చంద్రశేఖర్, పెండ్యాల గీత, దశరథ, యాదగిరి, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో ఘనంగా ఈఎల్వి భాస్కర్ జన్మదిన వేడుకలు

**మర్రిగూడ ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

మునుగోడు ప్రాంతానికి విశేష సేవలందిస్తున్న ఈ.ఎల్.వి. భాస్కర్ జన్మదిన వేడుకలను మర్రిగూడ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ఈ.ఎల్.వి. బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కలర్ బాక్సులు పంపిణీ చేయడంతో పాటు, పాఠశాలల్లో ఉదయం ప్రార్థనల కోసం బ్లూటూత్ స్పీకర్, మైక్ సెట్‌ను అందజేశారు. స్థానిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి, భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే, గ్రామాల్లో పనిచేస్తున్న ఈ.ఎల్.వి. బృందం సభ్యులకు సైకిళ్లు, హెల్మెట్లను బహూకరించారు. ఈ సేవా కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఓపికతో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ.ఎల్.వి. బృంద సభ్యులు అయితగోని నర్సింహా గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు



**డాక్టర్ తోట కిరణ్**

**సూర్యాపేట ఆగస్టు 19, వుదయం ప్రతినిధి**

చిన్న దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్ద అనారోగ్యాలకు దారితీస్తాయని ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ తోట కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల మణి దంత వైద్యశాల 16వ వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరంలో డాక్టర్ టి. అలేఖ్యతో కలిసి ఆయన దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ.. పళ్లలో నొప్పి, చిగుళ్ల నుండి రక్తం రావడం, నోటి దుర్వాసన వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. క్రమం తప్పకుండా ఏడాదికి కనీసం 2 సార్లు డెంటల్ చెకప్ చేయించుకోవాలన్నారు.

తీపి పదార్థాలు తినడం తగ్గించాలని, పొగాకు, గుట్కా వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని సలహా ఇచ్చారు. ప్రస్తుతం వివిధ దంత సమస్యలకు అనేక రకాల ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ హాస్పిటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనం ఉండగానే అద్దె భవనం ఎందుకు?

**వెలుగు కార్యాలయం నిరుపయోగం..**

**బీసీ హాస్టల్‌కు ప్రైవేటు భవనం అద్దె!**



**మునగాల, ఆగస్టు 19 (వుదయం):**

మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ప్రైవేటు భవనంలో అద్దెకు నిర్వహించడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వ సొమ్మును పొదుపుగా వినియోగించాల్సిన అధికారులు, ఏళ్ల తరబడి ప్రైవేటు భవనానికి అద్దె చెల్లిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతన ఎంపీడీవో కార్యాలయం పక్కనే గతంలో నిర్మించిన వెలుగు కార్యాలయం లోకి మార్చడంతో నారాయణ గూడెం లోని వెలుగు ఆఫీస్ ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉంది. కనీస నిర్వహణ లేకపోవడంతో భవనం శిథిలావస్థకు చేరుకుంటూ, ప్రభుత్వ ఆస్తి కళ్లముందే వృథా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సుమారు 70 మంది విద్యార్థులతో కొనసాగుతున్న బీసీ హాస్టల్‌కు ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకుని నెలకు సుమారు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇలా సంవత్సరాల తరబడి అద్దెల రూపంలో లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చవుతున్నా, ప్రభుత్వ భవనాన్ని ఎందుకు వినియోగంలోకి తీసుకురావడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి ప్రభుత్వ భవనాన్ని సద్వినియోగంలోకి తీసుకురావాలని మునగాల మండల ప్రజలు కోరుతున్నారు.



# నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత లక్షాధి**

**సూర్యాపేట ఆగస్టు 19: వుదయం ప్రతినిధి**

వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను విక్రయించి వారి మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ఏర్పాటు చేసిన లక్ష్మణ్ ఎలక్ట్రానిక్ సేల్స్ అండ్ సర్వీస్ షాపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసే వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కొత్తగా ప్రారంభించిన లక్ష్మణ్ ఎలక్ట్రానిక్ సేల్స్ అండ్ సర్వీస్ షాపు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అనంతుల కృపాకర్, శనగాని రాంబాబు, రాచకొండ శ్రీనివాస్, కమ్రుద్దీన్, వెంకన్న, చికూరి అశోక్, జగదీష్, సాయి తో పాటు షాపు నిర్వాహకులు చికూరి లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**అనంతగిరి ఆగస్టు 19 వుదయం**

మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం ఎక్స్ రోడ్ వద్ద ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధ వారం వాహన తనిఖీ చేస్తుండగా కారులో పల్లె బోయిన గోపీచంద్, అను వ్యక్తి 20 బస్తాలు సన్నబియ్యం సుమారు ఎనిమిది క్వింటాలు బియ్యాన్ని, జగ్గయ్యపేట వైపు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకోనీ విచారించగా, వీటిని బంజర కాలనీకి చెందిన సత్యనారాయణ వ్యక్తి దగ్గర కొనుగోలు చేసినట్లు విచారణ లో తేలిందన్నారు . వీరీ ఇద్దరి పైన కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**దమ్మపేట, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి ):**

గ్రామ పంచాయతీ కార్మికులను ఎన్నికల హామీ మేరకు పర్మినెంట్ చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని బుధవారం సీఐటీయూ ఆద్వర్యం లో స్థానిక ఎంపిడివో రవీందర్ రెడ్డి కివినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ

సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ఇవ్వకుండా ప్రభుత్వం ధాటవేస్తుందన్నారు. మల్టీ పర్పస్ అనే ముద్దు పేరు పెట్టీ గ్రామ పంచాయతీ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. నెల నెల వేతనాలు నేరుగా గ్రామ పంచాయతీ వర్కర్స్ ఖాతాలో వేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, జీవో నెంబర్ 51 నీ సవరించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి, గ్రామ పంచాయతీ వర్కర్స్ కు రెండవ పీఆర్సీ వర్తింప చేయాలని, ఆదివారం సెలవులు, పండుగ రోజున సెలవలు ఇవ్వాలని, రెండు జతల బట్టలు చెప్పులు కొబ్బరి నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై షీ టీం అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 19(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ & పీజీ కళాశాలలో సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగం మహిళల భద్రతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ స్వప్న కుమారి సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీ లను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, లింకులు, అనుమానాస్పద మెసేజ్‌లను స్వీకరించవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా ధైర్యంగా షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో నేరస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు ఎలాంటి భద్రతా సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, సైబర్ నేరాల విషయంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని షీ టీం సభ్యులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి షీ టీం సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉప అధ్యక్షులు గా పోకల యాదగిరి నియామకం

**యాదాద్రి భువనగిరి జిల్లా, 19 ఆగస్టు 2026**



ఈ రోజు భువనగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉప అధ్యక్షులు గా పోకల యాదగిరి నీయమకం అయినా సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడు తు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అని తెలిపారు ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళపల్లి శ్రీవాణి గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ గారు వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.

# స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : కలెక్టర్ చాహత్

**హనుమకొండ, ఆగస్టు 19 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

గ్రేటర్ వరంగల్ నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)పై ప్రత్యేక దృష్టి సారించి, నగరాని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, GWMC ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.బుధవారం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, ప్రముఖ పరిశోధనా సంస్థల (MS స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, IIT మద్రాస్, శ్రీచర్ ఇన్స్టిట్యూట్ ) ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించడం ద్వారా చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపవచ్చని పేర్కొన్నారు. 5 ఏళ్ల ప్రణాళిక, వచ్చే ఐదేళ్లలో వరంగల్‌ను దేశంలోనే అత్యుత్తమ స్వచ్ఛ నగరంగా మార్చేందుకు ప్రముఖ సంస్థలైన MS స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, IIT మద్రాస్ సాంకేతిక సహాయం అందించనున్నాయి.

ప్రజలకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడంతో పాటు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్వచ్ఛ ఆటో డ్రైవర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ వెంకన్న, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ప్రతిభా గణేషన్, సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కోసం ఆర్యవైశ్యుల సంపూర్ణ మద్దతు



**సూర్యాపేట ఆగస్టు 19: వుదయం ప్రతినిధి**

సూర్యాపేట ప్రజల చిరకాల స్వప్నమైన బుల్లెట్ ట్రైన్ సాధన కోసం బుల్లెట్ ట్రైన్ సాధన సమితి చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రకటించారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిలపక్ష రిలే నిరాహార దీక్షలో భాగంగా ఆరవ రోజు సూర్యాపేట ఆర్యవైశ్య సంఘ నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే మార్గం వస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొదట బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్‌ను సూర్యాపేటకు కేటాయించి, తర్వాత మార్గాన్ని మార్చడం సమంజసం కాదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు జోక్యం చేసుకుని, కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి జాతీయ రహదారి ఎన్ హెచ్-65 కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడంతో పాటు సూర్యాపేటను రైల్వే కారిడార్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని, సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించుకునేందుకు ప్రజలంతా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘ నాయకులు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి, పెద్దిరెడ్డి గణేష్, బిఆర్ఎస్ నాయకుడు ఉప్పల ఆనంద్ తదితరులు సంఘీభావం తెలిపారు. సాయంత్రం అఖిలపక్ష నాయకులు దీక్షలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్షాల కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి, కుంట్ల ధర్మార్జున్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం తో పాటు ఆర్యవైశ్య సంఘ నాయకులు బండారు రాజా, కర్నాటి కిషన్, బొమ్మిడి లక్ష్మినారాయణ, తోట శ్యాంప్రసాద్, కలకోట లక్ష్మయ్య, వెంపటి పురుషోత్తం, పోతుగంటి వెంకటేశ్వర్లు, వెంపటి సురేష్, తప్పి గాంధీ, ఈగ దయాకర్, గుండా రమేష్, ఈగ వెంకటేశ్వర్లు, వెంపటి శబరి నాథ్, బచ్చు పురుషోత్తం, శీలా శంకర్, చల్లా సత్యనారాయణ, కర్నాటి కృష్ణ పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించిన లింగాల కమల్ రాజ్



**మధిర, ఆగస్టు 19, వుదయం ప్రతినిధి:**

మధిర మండలం అల్లీనగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోనెబోయన రాజా మేనకోడలు ప్రధానం కార్యక్రమం లో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు.మధిర పట్టణం కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నడిపల్లి రంగారావు దంపతుల కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు.నాగేశ్వరరావు మండల నాయకులు బొగ్గుల భాస్కరరెడ్డి బొగ్గుల వీరారెడ్డి మరియు మధిర పట్టణ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు, ఇలూరి ఉమామహేశ్వర రెడ్డి, దోకుపర్తి సత్యంబాబు, కపిలవాయి జగన్ మోహన రావు,చీదిరాల రాంబాబు, సంపసాల నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో పలువురు నాయకుల చేరిక

**భూపాలపల్లి ఆగస్టు 19 వుదయం ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి పలువురు నాయకులు, కార్యకర్తలు చేరారు. భూపాలపల్లి టౌన్ ఎల్బీనగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ కుమారస్వామి, నందిగామకు చెందిన ప్రభాకర్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా, పేదల బతుకుల్లో మార్పు తీసుకురావడానికి ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలో ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలో ప్రజలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. గతంలో అడవుల్లో సాగిన పోరాటాలకు భిన్నంగా, నేడు ప్రజల మధ్య రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాధికారం సాధించేందుకు కొత్త పోరాటానికి శ్రీకారం చుట్టామని అన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన ప్రతి ఒక్కరూ టీఆర్పీ పార్టీలో చేరుతున్నారని, తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. పార్టీ విధివిధానాలకు అనుగుణంగా పనిచేస్తూ, క్రమశిక్షణతో పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రణీత్, సంతోష్, శ్రీకాంత్, రాంబాబు తదితరులు, గ్రామ శాఖ టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి వంగడాల సాగు వివరాలను సెప్టెంబర్ 10లోపు నమోదు చేసుకోవాలి



**కొత్తగూడ ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

మండల పరిధిలోని రైతులు సాగు చేస్తున్న 7 రకాల వరి వంగడాల వివరాలను సెప్టెంబర్ 10, 2026లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ సూచించారు.డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ వద్దే పోర్టల్‌లో తమ సాగు వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. సొంతంగా లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకుని సాగు చేస్తున్న రైతులు రైతు ధృవీకరణ పత్రంతో పాటు సంబంధిత వివరాలను తమ ప్రాంత వ్యవసాయ విస్తరణాధికారికి సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు.రైతులు నమోదు చేసుకున్న సాగు వివరాలను పౌర సరఫరాల శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం అందించే క్వింటాల్‌కు రూ.500 బోనస్ పొందేందుకు అర్హత ఉంటుందని జక్కుల ఉదయ్ పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## మహాముత్తారం మండలంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కు ఘన స్వాగతం



**భూపాలపల్లి: ఆగస్టు 19 (వుదయం విలేకరి)**

అమెరికా పర్యటన అనంతరం తొలిసారిగా బుధవారం మహాముత్తారం మండలానికి విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కు మహాముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఆత్మీయంగా స్వాగతం పలికి, పూలదండలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నినాదాలతో మహాముత్తారం మండలం సందడిగా మారింది.ఈ సందర్భంగా మహాముత్తారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి ఘనమైన ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పుట్ట మధు అభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన నాయకున్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు.



**ఖానాపురం, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బైరెడ్డి రవీందర్ రెడ్డి అనారోగ్యానికి గురైయ్యాడని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి అనారోగ్యానికి గురైన వ్యక్తిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె మౌలానా, ఉప సర్పంచ్ సింగ్ సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాష,

నాయకులు సుధాగాని మురళి, పసునూరి రమేష్. మల్యాల మధుకర్ రావు, ఆకుల సారయ్య. వెంకటనారాయణ, అశోక్, దేశగాని సతీష్, ఎస్.కె అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ నాయకులు.



**ఖానాపురం, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మనేపెల్లి వెంకటయ్య(80) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె మౌలానా, ఉప సర్పంచ్ సింగ్ సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె యాకుబ్ పాష, నాయకులు సుదగాని మురళి, పసునూరి రమేష్, ఆకుల సారయ్య, ఎస్.కె అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుని కూతురు నిశ్చితార్థానికి హాజరైన నాయకులు



**ఖానాపురం, ఆగస్టు19 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడూరు యాకవీరేంద్ర కూతురు నవ్యరాజేష్ నిశ్చితార్థానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె మౌలానా, ఉపసర్పంచ్ సింగ్ సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కె యాకుబ్ పాష, నాయకులు పసునూరి రమేష్. ఆకుల సారయ్య, వెంకటనారాయణ., అశోక్, దేశగాని సతీష్, ఎస్.కె అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ నక్కల తూము ద్వారా నీరు విడుదల

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్ ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు ధర్మసాగర్ రిజర్వాయర్ నక్కల తూము ద్వారా నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా నక్కల తూము నుండి మొదటి సారి సాగు నీరు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు అయ్యే ప్రాంతాలకు సాగు నీరు, త్రాగు నీరు అందించేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రూపకల్పన చేయగా 3లక్షల ఆయకట్టును స్థిరకరించినట్లు వెల్లడించారు. ఎల్ నీనో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి తో చర్చించి నెల రోజుల నుండి దేవాదులలోని అన్ని రిజర్వాయర్లను నింపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని రిజర్వాయర్లలో 50శాతానికి పైగా నీటి నిల్వలు ఉన్నాయని అన్నారు. దేవాదుల కింద ఉన్న అన్ని రిజర్వాయర్ల నుండి సాగు నీరు విడుదల అవుతుందని, కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

ధర్మసాగర్, ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల కింద ఉన్న పాత ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పంట కాలువలు పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని దీనికి రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి నివేదిక తయారు చేయాలనీ చెప్పారు. నెల రోజులలోపు కాలువల పునరుద్దరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వచ్చే యాసంగి నాటికి రిజర్వాయర్ కింద ఉన్న పూర్తి ఆయకట్టుకు రెండు పంటలకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నక్కల తూము నుండి విడుదల చేసిన సాగు నీరు చివరి వరకు చేరడానికి, కాలువల సర్వే, పునరుద్దరణకు సహకరించడానికి 10రైతులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ సిఈ సుధీర్, ఎస్ఈ మంగీలాల్, డిఈలు, ఏఈలు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**హనుమకొండ, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య బుధవారం హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జయగిరి, అనంతసాగర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. జయగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి, అక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాల పంపిణీ తీరును డాక్టర్ అప్పయ్య పరిశీలించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని గ్రామస్తులతో కలిసి వీక్షించారు.అనంతసాగర్ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవన పనులను టీజీఎమ్ఐడీసీ ఏఈ రత్నాకర్, స్థానిక సర్పంచ్ మరియు ప్రజలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హసన్‌పర్తి వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం భార్గవ్, జయగిరి సర్పంచ్ వెంకటేశ్వర్లు, అనంతసాగర్ సర్పంచ్ దయాకర్, పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి పిహెచ్సి సందర్శించిన : డాక్టర్ ఏ అప్పయ్య



**హసన్ పర్తి, ఆగస్టు19 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య సందర్శించారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య హసన్ పర్తి పిహెచ్సి, జయగిరి ఆయుష్ ఆరోగ్య మందిర్ సందర్శించి అక్కడ జరుగుతున్నటు వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే నిర్మాణ దశలో ఉన్నటువంటి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం కూడా గ్రామస్తులతో కలిసి సందర్శించారు. అనంతరం అనంత సాగర్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాన్ని టీజీఎమ్ఐడిసిఎ ఈ రత్నాకర్ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి నిర్మాణ దశలో ఉన్నటువంటి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని సందర్శించారు. అలాగే అనంతసాగర్ సబ్ సెంటర్లో జరుగుతున్నటు వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును కూడా పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట హసన్ పర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాం భార్గవ్, జయగిరి సర్పంచ్ వెంకటేశ్వర్లు అనంత సాగర్ సర్పంచ్ వెన్నెల దయాకర్, పల్లె దవఖాన వైద్యాధికారులు డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్వైజర్ లచ్చు, ఏయన్ యం సలీమా, ఆశాలు రమా, శారద పాల్గొన్నారు.

## ఎన్‌సీడీ లక్ష్యాలను 100 శాతం సాధించాలి

**– డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి**



**వరంగల్, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

జాతీయ అసంక్రమిక వ్యాధుల నివారణ కార్యక్రమం (NCD) లక్ష్యాలను ఈ నెల చివరి నాటికి 100 శాతం సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. బి. రాజా రెడ్డి ఆదేశించారు. బుధవారం వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఎన్‌సీడీ నర్సింగ్ ఆఫీసర్లు, నోడల్ పర్యవేక్షకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. 30 ఏళ్లు పైబడిన అందరికీ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ నిర్వహించి మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

100% స్క్రీనింగ్ ఈ నెల ఆఖరు నాటికి అర్హులందరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి, గుర్తించిన కేసుల్లో కనీసం 80 శాతానికి పైగా నిర్ధారణ చేసి చికిత్స ప్రారంభించాలి. రోజువారీ స్క్రీనింగ్, నిర్ధారణ మరియు చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరచాలి. ప్రతి గృహానికి సంబంధించిన ఎన్‌సీడీ ప్రొఫైల్‌ను ఆశా కార్యకర్తలు సిద్ధంగా ఉంచుకునేలా చూడాలి. వైద్య అధికారులు ఈ సమాచారాన్ని క్రాస్ చెక్ చేస్తూ క్షేత్రస్థాయి పనితీరును పర్యవేక్షించాలి. మెరుగైన పనితీరు కనబరిచిన ఆరోగ్య కేంద్రాలను అభినందిస్తూనే, లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. సయ్యద్ ఇక్తిదార్ అహ్మద్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, జిల్లా కోఆర్డినేటర్లు ఆర్. ప్రకాష్, ఎన్. శ్రీనివాస్ కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లోవరల్డ్ గిన్నిస్ రికార్డు సాధించిన కోల పార్ధును సన్మానం

**శాలువాలు పూలదండలతో సత్కరిస్తూ 5000 రూపాయలు బహుమానం**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు తక్కలపల్లి భాస్కర్ రావు**



**పర్వతగిరి , ఆగష్టు 19 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలోబుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మాజీ ఎంపీటీసీ కోలా మల్లయ్య, సరిత కుమారుడు ఏనుగల్ యువకిశోరం కోలా పార్ధు యాదవ్ఈ నెల 16వ తేదీన చెన్నై నగరంలోని సెయింట్ థామస్ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నందు వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షిహన్ బాల మురుగన్ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ వారు నిర్వహించిన అతి పెద్ద కరాటే ప్రదర్శనలో భాగంగా ఏనుగల్ గ్రామానికి చెందిన కోల పార్ధు యాదవ్ పునాకోషి షుటోకాన్ కరాటే డో అసోసియేషన్ ఇండియా సంస్థ తరపున పాల్గొని అందులో అత్యంత ప్రతిభను కనబరిచి గిన్నిస్ మెడల్ మరియు సర్టిఫికేట్ సాధించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మొత్తం దేశం నుండి సుమారు 5000 మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా అందులో మన ఏనుగల్లు యువకుడు మెడల్ సాధించడం గ్రామానికి చాలా గర్వకారణంగా భావిస్తూ అభినందనలు తెలియచేసి శాలువాలు పూలదండలతో సత్కరిస్తూ 5000 రూపాయలు బహుమానంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి శీలం నాగరాజ్ , మాజీ ఎంపిటిసి డాక్టర్ లింగమూర్తి , పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజు , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ , మాజీ ఉప సర్పంచ్ పెండ్లి రమేష్ , పార్టీ సీనియర్ నాయకులు బుక్క కుమార స్వామి , తక్కలపల్లి సంపత్ రావు , వార్డ్ మెంబర్లు నల్లపు రంజిత్ , రావుల లింగ స్వామి , తోర్రి లక్ష్మణ్ , పార్టీ సీనియర్ నాయకులు అరిగెల రామకృష్ణ , గడ్డం లింగమూర్తి , మరబోయిన ఎల్లయ్య , బిక్షపతి , నరేందర్ నల్లపు అనిల్ , ఎర్ర నాగుల రాజు , గుండరాపు మురళి , బైరి రాజు ,శివరాత్రి బన్నీపాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం!



**కాజీపేట, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకరి జ్యోతి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కళాశాల ఆవరణను పచ్చదనంతో నింపేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు . కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ శ్రీలత, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, రమేష్, అంజన్‌రావు, శ్రీధర్‌కుమార్, డాక్టర్ ఆదిరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు



**మహాదేవపూర్: ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

దళిత గిరిజన వర్గాల ప్రజలపై అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఫిర్యాదు చేసినట్లు దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు రేవెల్లి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు అదే క్రమంలో ఈ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ,వర్గాలకు చెందిన ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీసేందుకు కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న ప్రయత్నాలు, వారికి సహకరిస్తున్న అధికారుల వ్యవహారశైలి తదితర అంశాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు దళిత, గిరిజన వర్గాల ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాలు అందే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, అలాగే కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై వివరించి బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు.

## సైబర్ నేరాలపై సోషల్ మీడియా మహిళల భద్రతపై షీ టీం అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 19(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ & పీజీ కళాశాలలో సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగం మహిళల భద్రతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ స్వప్న కుమారి సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, లింకులు, అనుమానాస్పద మెసేజ్‌లను స్వీకరించవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా ధైర్యంగా షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో నేరస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు ఎలాంటి భద్రతా సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, సైబర్ నేరాల విషయంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని షీ టీం సభ్యులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి షీ టీం సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షాన్ని తొలగింపు



**మహాదేవపూర్: ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

పెద్దంపేట గ్రామం నుండి పలిమెల మండలానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న భారీ వృక్షాన్ని బుధవారం పెద్దంపేట గ్రామ సర్పంచ్ బీసుల లావణ్యరాజేష్, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి స్వయంగా పర్యవేక్షించి వృక్షాన్ని తొలగించే చర్యలు చేపట్టారు రోడ్డుకు అడ్డంగా చెట్టు పడటంతో వాహనాలరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందిన వెంటనే స్పందించిన సర్పంచ్, వెంటనే సిబ్బందిని రప్పించి చెట్టును తొలగించి రాకపోకలను సజావుగా పునరుద్ధరించారు.ప్రజల భద్రత, సౌకర్యం కోసం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, ఏదైనా అత్యవసర సమస్య వస్తే వెంటనే పంచాయతీకి సమాచారం ఇవ్వాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలి.**

**జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసిన ఫోటో వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు స్వామి.**



**ఖానాపురం, ఆగస్టు 19 (వుదయం ప్రతినిధి):**

ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్స్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఇంటిని నిర్మించి ఇవ్వాలని ఫోటో వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు తడుగుల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి గ్రామ దేవత (బొడ్రాయి) సమీపంలోని ప్రభుత్వ కాలేజీ సమీపంలోని ప్రపంచ ఫోటో గ్రాఫి దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఎగరవేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తూటి కుమార్, కోశాధికారి పోల్సాని రవి, గౌరవ అధ్యక్షులు భయ్యా శ్యామ్, సభ్యులు ఫరీద్, కార్తీక్, రాజేందర్, శ్రీను, రాజు, నాగరాజు, వెంకటేష్, సతీష్, ప్రవీణa తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



సన్మానం చేసిన సీఐ

**హసన్‌పర్తి ఆగష్టు19 (వుదయం ప్రతినిధి):**

ఇటీవల ఆటోలో ప్రయాణించి ఏఎన్ఎమ్ సిస్టర్స్ తన సెల్‌ఫోన్‌ను ఆటోలోనే మర్చిపోయి వెళ్లిపోయారు. ఫోన్‌ను గుర్తించిన భీమారం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కటుకూరి సోను నిజాయితీగా వ్యవహరించి, ఆ ఫోన్‌ను భద్రంగా ఉంచారు. అనంతరం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో సీఐ మహేందర్ కు విషయం వివరించి ఏఎన్ఎమ్ సిస్టర్స్ సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేశారు. మానవత్వం చాటిన కటుకూరి సోను ను అభినందిస్తూ సీఐ మహేందర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మన తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు తాళ్ల మధు, జన్ను కిషన్ తదితరులు పాల్గొన్నారు.

